కర్నూలు | నంద్యాల
వార్త
14 ఫిబ్రవరి 2026 శనివారం పేజీలు 4

# శ్రీశైలంలో పాగాలంకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ



శ్రీశైలం / నంద్యాల ఫిబ్రవరి 13ప్రభాతవార్త : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో శివరాత్రి రోజు నిర్వహించబడనున్న పాగాలంకరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్ కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు.పాగా అలంకరణ దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లను, భక్తుల రాకపోకల మార్గాలను, భద్రతా చర్యలను కలెక్టర్ మరియు ఎస్పీ సమగ్రంగా తనిఖీ చేశారు. దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సక్రమమైన మార్గదర్శకాలు, తాగునీటి సౌకర్యం, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రత్యేకంగా పాగాలంకరణ సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై పోలీసు శాఖతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. భక్తుల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. భక్తులు సంయమనం పాటిస్తూ అధికారుల సూచనలు అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, రెవెన్యూ, పోలీసు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పుష్ప ప్రియుడు.. శ్రీశైలం మల్లన్న..!




శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజైన శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపారు.
తరువాత యాగశాలయందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు చేశారు. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు నిర్వహించారు.అనంతరం మండ పారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించ బడ్డాయి. ఈ సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్ర పారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

**పుష్ప ప్రియుడు శ్రీశైల మల్లన్న:**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్ప పల్లకీసేవ జరిగింది. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపారు.
తదుపరి పుష్పపల్లకి మేళతాళాలతో శ్రీ స్వామి అమ్మవార్లను తోడ్కొని వచ్చి వివిధపుష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది . ఈవిశేషసేవలో ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, పసుపు చేమంతి, కనకాంబరాలు, డచ్ రోస్, అశోక పత్రాల మాల, కాగడాలు, గ్లాడియేలస్, అస్పెర్ గ్రాస్, జబ్రా, కార్నేషన్, ఆర్కిడ్స్, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియోగించడం జరిగింది.పురాణాలలో శ్రీశైల మల్లికార్జున స్వామివారు పుష్పప్రియుడని చెప్పబడింది. ఈ కారణంగానే ఆయా కైంకర్యాలన్నీ శ్రీ స్వామివారికి పరిపూర్ణంగా అర్పింపజేయాలనే భావనతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోనూ, దసరామ హోత్సవాలలోనూ ఈ పుష్పపల్లకీ సేవ జరిపించబడుతుంది. ఈ పుష్ప పల్లకి సేవలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పి. రమేష్ నాయుడు శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, సభ్యులు అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాలకు..
# ముస్తాబవుతున్న.. దుర్గా భోగేశ్వర క్షేత్రం..!

- దక్షిణ కాశీగా వెలుగొందుతున్న క్షేత్రం
- దుర్గా సమేత భోగేశ్వరుని దర్శనం సకల పాపహరణం
- నేటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- 17న రథోత్సవం





గడివేముల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త; గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన గల శ్రీ దుర్గా భోగేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయం, ఆలయ ప్రాంగణాలు మిరుమెట్లు గొలిపే విద్యుత్ కాంతులతో అత్యంత సుందరంగా అందంగా తీర్చిదిద్దడం జరిగింది. అలాగే దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది రమణ తగు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే అవాంఛనీయ ఘటనలు జరగకుండా పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో బందోబస్తు చేపట్టనున్నారు.

**- మహిమాన్విత క్షేత్రం శ్రీదుర్గాభోగేశ్వరక్షేత్రం :** పూర్తి స్థాయి నమ్మకంతో నమ్మి, భక్తిశ్రద్ధలతో పూజలు చేసే భక్తులకు భోగ భాగ్యాలను ప్రసాదిస్తూ దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న క్షేత్రం శ్రీ దుర్గా భోగేశ్వర క్షేత్రం. నమ్మిన వారికి కొంగు బంగారమై విరాజిల్లుతున్న క్షేత్రం ఈ క్షేత్రం. ఈ క్షేత్రంలో దుర్గా సమేత భోగేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తూ ఆలయం వెలుపల ఉన్న పంచమ కోనేరులలో భక్తులు స్నానం ఆచరించి దుర్గా భోగేశ్వరుడిని దర్శిస్తే సకల పాపాలు హరిస్తాయని నమ్మకం. అలాగే కాశీలో తప్పా కాలభైరవుడు ఈ క్షేత్రంలో ఉండడం వల్ల దక్షిణ కాశీగా ఈ క్షేత్రానికి పేరు.

**- 14 నుంచి 18 వరకు ఉత్సవాలు :** మహాశివరాత్రి పండగ సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో ..

• వివరాలు 2లో

## పూల పరిమళం..
# ప్రేమ మాధుర్యం..!

- మనసుతో చూడండి.
ప్రేమికులను ఆశీర్వాదించండి..
- నేడు ప్రేమికుల రోజు..



**"రెండు మనసులు కలిసిన వేళ..ఒక్కటైన జీవితం..పూల పరిమళం.. ప్రేమ మాధుర్యం..అర్థం చేసుకుంటే ఆనందమైన జీవితం.. యవ్వనంలో ప్రేమ చరణాలు పాడుకుంటూ, కోరిన చెలి మనస్సు దోచుకునే తొలి అనుభూతే ప్రేమ.. ఒకరినొకరు అర్థం చేసుకుని జీవిత కాలం కలిసుండే మనస్సుల కలయిక ప్రేమ..అదే ప్రేమికుల రోజు..వాలెంటైన్స్ డే".. "ఈ రోజున ప్రేమికులు తమ ప్రేమను గ్రీటింగ్ కార్డులతో, సెల్‌ఫోన్ మెస్సేజ్‌లతో తమలోని భావాలను ఇష్టమైన వారికి వ్యక్తం చేసేందుకు ఎదురు చూసే అపురూపమైన రోజు ఈ ప్రేమికుల దినోత్సవం"..**

కోసిగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : ప్రేమకు అర్థం ఎవరంటే మేమని చూపే ప్రేమికులు ఎందరో ఉన్నారు..రెండక్షరాల ప్రేమను ప్రణయనాథంగా భావించి జీవితంలో ఆనందంగా ప్రయాణిస్తున్నవాళ్లు ఉన్నారు..అలాంటి ప్రేమను పానుపు అనుకునే కాముకులకూ కొదవేం లేదు.. మనో నేత్రంతో మనసు చూసి, వలచి, తలచి..తరించిన ప్రేమ పెళ్లి వరకూ వెళ్లినా..పెద్దరికం ముందు ఓడినా..పవిత్రంగానే ఉంటుంది.. అయితే ఆకర్షపు ఒంపుల వైఖరిలో చిక్కి, అదే ప్రేమని భ్రమసి..అందాన్ని దక్కించుకోవాలనుకునే కీచక ప్రేమకు నేడు ఎందరో అమ్మాయిలు బలవుతున్నారు.. కన్నవారి ప్రేమ తప్ప అణ్యం..పుణ్యం ఎరుగని ముక్కుపచ్చలారని బాలికలు కూడా వీరిలో ఉన్నారు. కానీ అసలైన ప్రేమ అనేది వయసెరిగి..మనసెరిగి ప్రవర్తిస్తుంది.. అందుకే ఈ ప్రేమ లోకంలో మాటరాని మౌనాన్ని జయించిన మూగమనసులూ కూడా ఉన్నాయి..ప్రేమతో చీకట్లను చీల్చి వెలుగుల్లో పయనిస్తున్న చూపులెరగని మనుషులూ కూడా ఉన్నారు..అయితే ప్రేమే సర్వస్వం అనుకునే యువతకు..ప్రేమ నేరం అనుకునే పెద్దరికానికి వైరం ఇవాళ్టిది కాదు..లైలా మజ్నూ కాలం జమానా నుంచి ఉంది.. పెద్దల చేతిలో ప్రేమ ఓడిపోతూనే ఉంది. పెద్దల పట్టింపులకు పెళ్లిపీటలెక్కాల్సిన ఎన్నో ప్రేమలు బలవంతంగా 'చితి' కి పోతున్నాయి... నేడు కన్నవారిని, కన్నె మనసుని రెండు కళ్లుగా భావించే ప్రేమికులూ కరువవుతున్నారు. కని పెంచిన తల్లిదండ్రులను కాదని వారి ప్రేమను తోసిరాజేసి.. లవ్ బర్డ్సు ఎగిరిపోతున్నాయి..గుండెల మీద ఆడించుకుని పెంచిన బిడ్డలు..ప్రేమ మాయలో పడి గూడు విడిచి వెళ్లిపోతే..ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. గడపదాటితే పరువు తిరిగి రాదని తెలిసి..సమాజంలో ముఖం చెల్లక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మొండిగా విడిపోయిన కన్నపేగుతో బంధం తెంచుకోవటానికి పరువు హత్యలకు పాల్పడుతున్నారు. ఈలాంటి ప్రేమకు ఇన్ని పార్శ్వాలు ఉన్నాయి మరీ.. అది కొందరికి మోదం..ఇంకొందరికి ఖేదం.. ప్రేమను నిజంగా ప్రేమించిన వ్యక్తి దాన్ని ప్రేమగా వ్యక్తీకరించాలి..కన్నవారిని నొప్పించకుండా.. ప్రేమను ఒప్పించుకోవాలి..అప్పుడే ఆ ప్రేమ పదికాలాలు పచ్చగా ఉంటుంది. నిజమైన ప్రేమకు అర్థంలా ఉంటుంది.. దీనిని ఆహ్వాదించినప్పుడే ప్రేమికులకు నిజమైన రోజుగా భావించవచ్చు.. అదే ప్రేమికుల రోజు..

**వెల కట్టని ప్రేమ:** ప్రేమ వెలకట్టలేనిది..అర్థం చేసుకుంటే అందమైన జీవితం.. అదే ఆదర్శ దంపతులుగా..

• వివరాలు 2లో

# మల్లన్న భక్తులతో కలిసి.. అన్న ప్రసాద స్వీకరణ

: భక్తులతో కలెక్టర్ సహపంక్తి భోజనం



శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : శ్రీశైలం క్షేత్రంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నాడు దేవస్థానం అన్న ప్రసాద వితరణ భవనము నందు సాధారణ భక్తులతో కలిసి కలెక్టర్ అన్న ప్రసాద స్వీకరణ చేశారు. సాధారణ భక్తులతో మమేకమై వారి అభిప్రాయాలు, సూచనలు స్వయంగా తెలుసుకున్నారు.భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వడ్డింపు విధానం, కూర్చునే ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భక్తులకు గౌరవప్రదంగా, వేగవంతంగా భోజనం అందేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నదాన వితరణ పై పర్యవేక్షకురాలు దేవికను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి భక్తుడు అన్న ప్రసాదంతో సంతృప్తి చెందాలని కలెక్టర్ సూచించారు.

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



: గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తైన సందర్భంగా, ఎం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టి సంక్షేమం-అభివృద్ధిలో గణనీయమైన ఫలితాలు సాధించిందని కర్నూల్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పత్రికలతో మాట్లాడుతూ, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలై ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తల్లికి వందనం, దీపం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణాలు, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, రహదారులు, నీటి సరఫరా, గృహ నిర్మాణాలు వంటి పథకాలతో అన్ని వర్గాలకు మేలు జరిగిందని ఆమె స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు.

# వారికి న్యాయమే.. గెలిచింది..!

- మూడేళ్ల పోరాటంలో జాహ్నవి కుటుంబానికే న్యాయం..
- అమెరికాలో 2023 జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జాహ్నవి..
- పోరాట ఫలితం రూ.262 కోట్లు పరిహారం..
- మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం కుంబలనూరు క్యాంప్ వాసి..



కోసిగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: న్యాయం అనేది అందరికి సమానమేనని దానిని ఆశ్రయించిన వారికి తప్పకుండ న్యాయదేవత కరుణిస్తుందని జాహ్నవి సంఘటనద్వారా బయట పడింది..మూడేళ్ళ దేశం కానీ దేశంలో న్యాయపోరాటం చేసిన జాహ్నవి(23) కుటుంబం ఎట్టి కేలకు పరిహారం అందించాలని అమెరికా కోర్టు తీర్పు చెప్పడం జరిగింది..దీంతో అమెరికా డాలర్లు 29 మిలియన్ డాలరు ల్ల అందించాలని, ఈ డాలర్లుభారత దేశ కరెన్సీ ప్రకారం అయితే రూ.262 కోట్లను జాహ్నవి కుటుంబానికి అందించాలని తీర్పు వెలువడింది..మారుమూల గ్రామం కౌతాళం మండలం కంబలనూర్ క్యాంప్ నుండి ఉన్నత చదువుల కోసం జాహ్నవి గత 2021వ సంవత్సరంలోఅమెరికాలోని సౌత్ అలేఖ్య నార్తు ఈస్ట్రన్ యూనివర్సిటీలో మాస్టర్సు డిగ్రీ కోసం అక్కడికి వెళ్లింది.. కాగా అక్కడనే చదువు కుంటున్నజాహ్నవి 2023 జనవరి 23న రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురైంది.. వేగంగా వచ్చిన అక్కడి పోలీసు పెట్రోలింగ్ వాహనం ఈమెను ఢీ కొనడంతో తీవ్ర ప్రమాదానికి గురై అక్కడే ప్రాణాలు కోల్పోయింది..అయితే ఈ ప్రమాదానికి కారణమైన పోలీసు అధికారి కెవిన్‌దేవ్ ఈ సంఘటనను తేలికగా తీసుకుని రోడ్డు ప్రమాదాలు సహజమే ఈమె మృతికి విలువ లేదంటూ వ్యాఖ్యలు చేసారు..అంతేకాక గట్టిగ అడిగితే 11 వేల డాలర్లు ఇస్తు సరిపోతుందనే మాట అప్పట్లో దుమారం రేపింది..ఈఅనుచిత వ్యాఖ్యలు దేశంలోఅందరికి ఆగ్రహానికి గురి చేసింది..ఆమె ప్రాణానికి విలువ తేదన్నట్టుగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు తావిచ్చింది భారతీయులే కాకుండా అమెరికా పౌరులు కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.. ఈ వ్యాఖ్యలకు పరిహారంగా అప్పుడే ఉద్యోగం కోల్పోయిన ఆ అధికారికి మళ్లీ నేడు ధర్మాసనం తీర్పు ఒక చెంప పెట్టులాంటిదని అమెరికాలోని భారతీయ విద్యార్థులు పేర్కొంటునా న్నరు..

**జాహ్నవి కుటుంబ నేపథ్యం:** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం నదీతీర ప్రాంతమైన కుంబలనూరు క్యాంప్‌వారి నివాసం..

• వివరాలు 2లో

# హెచ్ ఎం బంగారు దుకాణంలో.. కిలాడి లేడీస్..!

: యజమానిని మాటల్లో పెట్టీ..50 వేలు విలువచేసే వెండి పట్టీలు చోరీ..
: బంగారు దుకాణాల యజమానులు జాగ్రత్త..
: సి.సి.టీవీ ఫుటేజ్ లో కిలాడి లేడీల బండారం బట్టబయలు..
: ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన.



నంద్యాల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి : విఫణి విధుల్లో బంగారు,వెండి ధరలకు రెక్కలు వచ్చాయి. సామాన్య ,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగిపోయాయి.బంగారు,వెండి ధరలు పెరిగిపోవడంతో మహిళలు గిల్ట్ నగలపై దృష్టి పెట్టారు.కొందరు కిలాడి మూలాలు ఇద్దరగా బంగారు,నగలు కొట్టేయడానికి మార్గాలను అన్వేసిస్తూ సఫలీకృతం అవుతున్నారు.దుకాణం యజమానులను మాటల్లో పెట్టీ అందిన నగలు,వెండి వస్తువులు చిటికెలో మాయం చేస్తున్నారు.బంగారు వ్యాపారులు ఆదమరిస్తే వేలు,లక్షల వస్తువులు పోగొట్టుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే కొద్దిరోజులు క్రితం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం బంగారు దుకాణాల బజారులో హెచ్,ఎం బంగారు దుకాణం ఉంది.కొద్ది రోజుల క్రితం ఆ దుకాణానికి ఇద్దరు కిలాడి మహిళలు వచ్చారు.దుకాణంలో వెండి పట్టీలు చూపించాలని యజమానితో అన్నారు.దుకాణంలో పని చేసే వారు కొన్ని పట్టీల ను వారి ముందు ఉంచారు.వారు తెలివిగా మాటలు పెట్టీ మరిన్ని డిజైన్లు ఉన్న పట్టీలు చూపించాలని కోరారు.దీంతో మరికొన్ని పట్టీలు చూపించడానికి వెనక్కి తిరిగిన సమయంలో ముందుగా అక్కడ పెట్టిన వెండి పట్టీలు లో 50 వేలు విలువ చేసే వెండి పట్టీలు చేతి వాటం ప్రదర్శించారు.కొద్ది సేపు చూసి మరల వస్తామని చెప్పి వెళ్ళిపోయినట్టు సమాచారం.కాసేపటికి పట్టీలు సరి చూసుకుంటే వాటిలో 50 వేలు విలువ చేసే పట్టీలు మాయం అయినట్టు గుర్తించారు.దుకాణంలో ఉన్న సి.సి.ఫుటెజ్ పరిశీలించడంతో అంతకు ముందు వచ్చిన కిలాడి మహిళల పని అని గుర్తించారు.యజమాని వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది.కిలాడి మహిళల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది.బంగారు దుకాణాలు అయినా,ఇతర వ్యాపారాల్లో అయినా జాగ్రత్త లు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# మార్చి నెలకి ఎల్ఎల్సి పనులు.. పూర్తి..!?



ఆదోని విద్య ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : తుంగభద్ర ప్రాజెక్టు లో లెవెల్ కాలువ పనులు మార్చి నెలకి పూర్తి చేయాలని సంకల్పంతో పనులు జోరుగా సాగుతున్నాయి ఇప్పటికే దాదాపు 90 శాతానికి పైగా పనులు పూర్తిగా అవడంతో మిగిలిన లైనింగ పనులు పూర్తి చేయడానికి అధికారులు గుత్తేదారులు నడుం బిగించారు ఏప్రిల్ మొదటి వారం నుండి ఎల్ఎల్సీ కెనాల్ కు త్రాగునీటి కోసం నీరు విడుదలకు బోర్డ్ అధికారులు నిర్ణయించారు ఈ నేపథ్యంలో పనులు చురుగ్గా సాగుతున్నాయి ఇప్పటికే 74 కిలోమీటర్ల మేర ఆంధ్ర పరిధిలోని కాల్వకు లైనింగ్ పనులు పూర్తి అయినాయి 2 50 కిలోమీటర్ల నుండి కర్ణాటక ఆధీనంలోని కాల్వకు లైనింగ్ పనులు పూర్తి కావస్తుంది మిగిలిన ప్యాచ్ వర్క్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి ఖరీఫ్ లో లక్ష యాభై ఒకవేళ 134 ఎకరాల ఆయకట్టుకు అదనంగా మరో 43 వేల ఐదు వందల పంతొమ్మిది ఎకరాలకు కలిపి రబిలో 1,7 615 ఎకరాలకు సాగునీరు అందించే ఈ కాలువ ద్వారా తుంగభద్ర ప్రాజెక్టు నుండి 24 టీఎంసీల నీరు ప్రవహిస్తుంది ప్రతి సంవత్సరం ఆయకట్టు రైతుల కు సరైన సమయంలో అవసరమైన నీటిని విడుదల చేయడంలో విఫలం చెందుతూ వస్తుండేది. ఈ లైనింగ్ పనులు పూర్తికాగానే దాదాపు రైతు సమస్యలు తీరినట్లేనని చెప్పవచ్చు



# అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన.. మంత్రి టీజీ భరత్



కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ రెండు బిల్లులు ప్రవేశపెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు బదులుగా మంత్రి టీజీ భరత్.. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల బిల్లు 2026ను, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల 2వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లులు సభ ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించాలి

**: అఖిలపక్ష రైతు సంఘాల డిమాండ్**




**కర్నూలు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూల్ ఎస్టియు భవనందు ఫిబ్రవరి 7న జాతీయ కిసాన్ జాగృతి యాత్ర ప్రారంభమైంది ఈ యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించ బడుతుంది ఈ యాత్ర 40 రోజులు కొనసాగు తుంది ఈ యాత్రలో ఢిల్లీ హర్యానా మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ తమిళనాడు కేరళ కర్ణాటక రాష్ట్రాల నుండి అఖిలపక్ష జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సదస్సు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ కిసాన్ జాగృతి యాత్ర లో పాల్గొన్న నాయకులు జల్బీర్ సింగ్ దలేవాల పంజాబ్ రాష్ట్రం ఇంద్రజిత్ సింగ్ పొన్నెవాల రాజస్థాన్ రాష్ట్రము దేవరాజ్ కుమార్ కర్ణాటక రాష్ట్రం అరుణ్ పటేల్ మధ్యప్రదేశ్ రాష్ట్రం అభిమన్యు గారు కోహార్ హర్యానా రాష్ట్రం సోము అలక్ పంజాబ్ రాష్ట్రం వారలు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రయ్య పంపన గౌడ్ పంపన గౌడ్ స్వరాజ్య ఐక్యవేదిక పోతులూరి శేఖర్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న గారు రైతు సంఘం సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి రాజా సాహెబ్ సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సిపిఐ నగర సహాయ కార్యదర్శి చింతల మహేష్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంబళం శ్రీనివాసరావు కల్లూరు మండలం రైతు సంఘం కార్యదర్శి బి రాముడు గారు రైతు సంఘం నాయకులు కారన్న చదువుల కాశి గోపాల్ కృష్ణ రాజు రైతు నాయకులు పుల్లన్న దొడ్డి పాడు భాష తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాతీయ కిసాన్ జాగృతి నాయకులు జల్బీర్ సింగ్ దలేవాలా మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2014లో ఎన్నికల ముందు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి అధికారం చేపట్టి పది సంవత్సరాలైనా రైతులను వ్యవ సాయాన్ని గాలికి వదిలేసిందని వారు విమర్శిం చారు. 2019లో భారత దేశంలోని వ్యవసాయాన్ని రైతులను ఆదుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మినిమం సపోర్ట్ ప్రైస్ అంటే కనీసం మద్దతు ధరలు కల్పించి ఆ ధరలకు చట్టబద్ధం చేయాలని డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలలు రైతులు ఉద్యమం చేశారు ఆ ఉద్యమంలో పంజాబ్ హర్యానా మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు మరియు 520 రైతు సంఘాలు ఏ ఐ ఐకె ఎస్ మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి ఆ ఉద్యమంలో భాగస్వాము లయ్యారు ఆ ఉద్యమంలో నేను 132 రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా నరేంద్రమోడీ గారి ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒక కమిటీ వేసి ఆ కమిటీ కి లిఖిత పూర్వకమైన హామీ ఇచ్చింది కానీ ఇంతవరకు ఆ హామీని అమలు చేయని కారణంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఈ యాత్ర కొనసాగించి మార్చి 19న ఢిల్లీ రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ర్యాలీని చేపడతామని ఆ సభకు ఏపీ రాష్ట్ర నుంచి కూడా పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు కదలి రావాలని పిలుపునిచ్చారు.

## పేదరికంలో ఉన్నత స్థాయి శిఖరాలు..!




**ఆత్మకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఆమె ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను మించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ ప్రాణానికే నేనున్నానంటూ భరోసా కల్పించిన ఆ యువతికి ఎన్నో ప్రతిభ అవార్డులు ప్రశంశాలు ప్రజల్లో ఎన్నో అభిమానాలు పొందుతూ రోజురోజుకు ఇన్సూరెన్స్ రంగంలో ముందుకు దూసుకెళ్తున్న షేక్. రుక్సానా జీవనశైలి.. స్వయంకృషితో ఉపాధి అవకాశం స్వశక్తిగా ఎన్నో అవార్డులను అందుకున్నారు గురువారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణానికి చెందిన షేక్. రుక్సానకు ఉత్తమ ప్రతిభ అవార్డు పురస్కారం అందుకున్నారు ఈమె అన్ని రంగాల ప్రజలకు బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉంటూ ప్రజా సమస్యల్ని పరిష్కరించే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మార్కెట్ రంగంలో బీమా సౌకర్యం ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తూ గత ఐదు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు దాదాపుగా 10 ప్రతిభ అవార్డులను కైవసం చేసుకున్నారు ప్రస్తుతం. ఈమె కర్నూల్ లో ఎస్ ఆర్ ఖుషి సర్వీసెస్ ఆత్మకూరు పట్టణంలో నాగన్న హాస్పిటల్ ఎదురుగా తన సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఇన్సూరెన్స్ కావాల్సినవారు అక్కడికి వెళ్లి ఈమెను సంప్రదిస్తే చాలు యువతి లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి క్రమశిక్షణ పట్టుదలతో ఎన్నో అవమానాలు ఎదుర్కొని మానవజాతి సమాజానికి ఏదో సాధించాలనే లక్ష్యసాధన తో నేటి యువతరానికి ఆత్మకూరు పట్టణానికి చెందిన షేక్, రుక్సానా ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా భారత తొలి మహిళా గవర్నర్ సరోజినినాయుడు జయంతి




**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్యసమరయోధురాలు, తొలి మహిళా గవర్నర్ సరోజినాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం అపుస్మయూనిట్ ఆధ్వర్యంలో పడకండ్ల డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐ షేక్ నగిన, ఆళ్లగడ్డ అపుస్మా అధ్యక్షులు అమీర్‌బాషా, ప్రిన్సిపాల్ ఫిర్దోస్ అంజూన్ హాజరయి సరోజినాయుడును ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థినిలకు సందేశమిచ్చారు. అనంతరం ఎస్ఐ నగినా, ప్రిన్సిపాల్ ఫిరదోస్‌లను శాలువలతో సన్మానించారు.

## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణి



**పాములపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని భానుముక్కల, భానకచర్ల, వేంపెంట పాఠశాలల విద్యార్థులకు దృష్టిలోపం కలిగినవారికి జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో డా.షేక్షావలి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేశారు. డా.షేక్షావలి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నవయసు నుండే పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. కంటి చూపు లోపం రాకుండా వాటిని అధిగమించేందుకు పాలు, గుడ్లు, కూరగాయలు రోజువారి ఆహారంలో తీసుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ ఎక్కువ సేపు చూడడం వల్ల కళ్ళకు ఇబ్బందిగా ఉంటుందని సెల్‌ఫోన్ వాడకం తగ్గించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, మనోహర్, శ్రీనివాసులు, మగ్బూల్ బాషలు పాల్గొన్నారు.

## టీడీపీ మహిళా కార్యకర్త భూషమ్మ మృతి

**- నివాళ్లు అర్పించిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ**



**పాములపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో తెలుగు దేశం మహిళా కార్యకర్త డి భూషమ్మ మృతిచెందారు. ఈ మృతికి గ్రామ మాజీ సర్పంచ్ టెకూరి రామసుబ్బమ్మ నివాళ్లు అర్పించి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తపరిచారు. బూత్ కన్వీనర్ బి వినయ్‌కుమార్, బి భాస్కర్, జనసేన శేషు, ప్రసాద్ పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని కంకనధారణ



**మహానంది, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మహానందీశ్వ స్వామివారికి కంకనదారణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వర స్వామివారికి కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, శాంతారామ్ భట్, హనుమంతు శర్మ, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, అర్చకులు పరిచారకుల వేద మంత్రోత్సరణ మధ్య ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి కంకనదారణ చేశారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సీజీఎం తనిఖీ



**మహానంది, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండలంలోని బుక్కాపురంలో కరెంటు వాళ్ళ పల్లెబాట కార్యక్రమాన్ని ఎస్పీడిసిఎల్‌కు చెందిన సీజీఎం చీఫ్ జనరల్ మేనేజర్ అదిశేషయ్య శుక్రవారం తనిఖీ నిర్వ హించారు. ఈతనిఖీల్లో భాగంగా ఆయన పలువురు విద్యుత్ వినియోగ దారులను విద్యుత్‌కు సంబంధించిన అంతరాయం, వాటికి సంబంధించిన కారణాలు విద్యుత్‌శాఖ సిబ్బంది లేదా అధికారులు మీకు సహకరిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కరెంటోల్ల పల్లెబాట వల్ల మీకు ఉపయోగాలు కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. రైతులకు సకాలంలో పంటలు పండించుకోవడానికి అవసరమయ్యే విద్యుత్‌ను సప్లయి చేస్తున్నారా, లో వోల్టేజ్ సమస్యలున్నాయా అలాంటి ఉంటే తమకు తెలియజేస్తే ఎక్కడ లోపాలున్నాయో సరిచేస్తామన్నారు. విద్యుత్ సప్లయి రాబోయే వేసవి సీజన్‌లోను అధికంగా ఉంటుందని డిమాండ్ సప్లయి అధారంగా తాము గృహ మరియు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్ వినియోగదారులు కూడ తమశాఖకు సంబంధించిన సూచనలు, సలహాలు చేస్తు ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యుత్‌శాఖ ఏఈ ప్రభాకర్‌రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలో జీతం... ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ ఉద్యోగం

**- సచివాలయాలపై పర్యవేక్షణ నిల్**



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణంలోని వైఎసా ్సర్‌నగర్ 37వ వార్డు సచివాలయంలో ఒక ఉద్యోగి జీతం తీసుకుంటూ విధులు మాత్రం ఒక ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నట్లు తెలుసో ్తంది. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని వైఎస్సా ర్‌నగర్ 37వ వార్డులో పనిచేస్తున్న ఒకరు రోజు యధావిధిగా సచివాలయంలో హాజరు పట్టిలో సంతకం చేసి పద్మావతినగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేస్తున్నట్లు తెలుసో ్తంది. సచివాలయంలో జీతం తీసుకుంటూ ప్రభుత్వ విధులు నిర్వహించకుండా ఆ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ ఉద్యోగం చేయడం విశేషం. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాల్లో పనిచేసేవారు సర్వేలకు వెళ్తున్నామని చెబుతున్నారు కానీ కార్యాలయంలో కనీసం ఒక ్కరు కూడ లేకుండా వెళ్లడం ఎంతవరకు సబబు కార్యాలయంలో విలువైన వస్తువులు పొరపాటున చోరికి గురైతే బాధ్యులు ఏవరు, సచివాలయాలపై పర్యవేక్షన లేకపోవడంతో సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చివరకు సచివాలయంలో రెవిన్యూ, టౌన్‌ప్లానింగ్, సంబంధించి ఫైల్స్ అప్లోడ్ చేయాలంటే చెయ్యి తడపందే పనులు చేయడం లేదు. ప్రశ ్నించేవారు చర్యలు తనిఖీలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారిపోయింది. సచివాలయ ఉద్యోగి ఓ ప్రైవేట్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని కొందరు మున్సిపల్ కమిషనర్ శేషన్న, తహశీల్దార్ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

## హిందూ మనోభావాలను దెబ్బతీస్తే..

**- జిల్లా కో కన్వీనర్ దేశాయ్**



**నందవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరులో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవా లయంపై హిందువులు కలిసి కట్టుగా స్థలాన్ని నిలబెట్టు కోవాలని ప్రయత్ని స్తుంటే ఎమ్మిగనూరు వైస్ ఛైర్మన్ నజీర్ అహమ్మద్ హిందువుల ఇళ్ళపై దాడిచేస్తామని వ్యాఖ్యాలు సరికావని ఇవి హిందూ మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని బిజెపి జిల్లా కో కన్వీనర్ దేశాయ్ గురురాజారావు అన్నారు. శుక్రవారం ఆయన తన స ్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత పురాతనమైన దేవాలయ స ్థలంలో కొంతమంది దుకాణాలు ఏర్పాటుచేసుకొని కొనసాగిస్తే వాటిని ఎందుకు తొలగించారని ప్రశ్నవేశారు. దుకాణాలను తొలగించిన తరువాత మున్సిపల్ రోడ్డు కోసమే తొలగించామని మున్సిపల్ కమిషనర్ తెలపడం జరిగింది. మున్సిపాలిటిలో రోడ్డు విస్తరణ చేపట్టి నగరాభివృద్ధి చేస్తే ఏవరు అడ్డుకోమన్నారు. రోడ్డు విస్తీర్ణం పేరుపై కోతులు బావి శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయ స ్థలాన్ని కబ్జాచేస్తే ఏవరు ఊరుకునే ప్రసక్తిలేదని హెచ్చరించారు. ఆస్థల వివాదంపై కోనేరు నాగేంద్రప్రసాద్ స్పందించి అధికారులపై పత్రికా ప్రకటన వదిలితే దానికి ఎమ్మిగనూరులో ఉన్నటువంటి వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ కోనేరు నాగేంద్రప్రసాద్ ఇంటిని ముట్టడిస్తామని వ్యాక్యాలు హిందువులను హిందూవుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని ఆవిధంగా మాట్లాడితే హిందూవులు కలిసి కట్టుగా తాటతీస్తారని హెచ్చరించారు. హిందువులు నిద్రపోతున్న అటువంటి వారిని రెచ్చగొట్టి ప్రశాంతవాతావరణంలో వున్న పట్టణాన్ని పాడుచేసే ప్రయత్నం చేయరాదన్నారు. ఇప్పటికైనా భక్తాంజనేయస్వామి దేవాలయ 32 సెంట్ల స్థలం ప్రభుత్వాధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు కలిసి దేవాలయానికి ఏర్పాటుచేయాలని తెలిపారు. ఈకార్య క్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, మిట్ట సోమాపురం నరసింహులు, హాలహర్వి భీమన్న, నరసన్న,దానేలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు.. ముస్తాబవుతున్న.. దుర్గా భోగేశ్వర క్షేత్రం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** భాగంగా ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు ఉత్సవాలకు దుర్గా భోగేశ్వర ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 14న గడిగరేవుల గ్రామంలో ఉత్సవమూర్తులకు వరప్రయాణం, 15న స్వామివారి ఆలయ ప్రవేశం, నందివాహన, పుణ్యావాచనం, ధ్వజారోహణం వంటి ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ చెప్పారు. రాత్రి నంది వాహనోత్సవం, స్వామివార్ల తిరుమంజనం, అభిషేకార్చనలు, నైవేద్యాల సమర్పణ, తెల్లవారుజామున స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుంది. 17న రథోత్సవం ఘనంగా జరగనుంది. 18న నాకబలి వసంతోత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. అలాగే గడిగరేవుల గ్రామంలో స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నంద్యాల, నందికొట్కూరు ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

**- సాంస్కృతిక కార్యక్రమాలు**

మహాశివరాత్రి సందర్భంగా దుర్గా సమేత భోగేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తుల వినోదం, కాలక్షేపం కొరకు 15, 16వ తేదీల్లో రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు దుర్గా భోగేశ్వరస్వామి అన్నదాన సత్రం, కాశీరెడ్డినాయన, బ్రాహ్మణరెడ్డి, వీరశైవ, ఆర్యవైశ్య అన్నదాన సత్రాల్లో ఉచితంగా అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పూల పరిమళం..ప్రేమ మాధుర్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గుర్తింపు తీసుకొస్తుంది.. ముఖ్యంగా ఆకర్షణలకు లోనవకుండా, అర్థం చేసుకోవాలి..అపుడు ప్రేమకు అర్థం, పెళ్లికి పరమార్థంగా నిలుస్తుంది. ప్రస్తుత రోజుల్లో ప్రేమ పవిత్రత తగ్గిపోతుందన్న భావన అధిక శాతం మందిలో ఉంది..ప్రేమించే వయస్సు వచ్చిందనే తొందర తప్ప, భవిష్యత్తు గురించి ప్రణాళిక రూపొందించుకోవడం లేదు. అందుకే చాలా వరకు ప్రేమ పెళ్లిలు పెద్దలను ఎదిరించి పెళ్లి పీటల వరకు వెళ్లినా, ఏడడుగులు వేసిన బంధం ఏడేళ్ల వరకు కూడా ఉండలేక పోతుందని చెప్పవచ్చు..ప్రేమించడం తప్పుకాదు.. బతికించుకోవడమే గొప్ప..అందుకే యువత ఆలోచించి, అడుగులు వేయాలి. భవిష్యత్తు ప్రణాళిక రూపొందించుకోవాలి.. ప్రేమను ఎన్ని రకాలుగా నిర్వచించినా ప్రేమ మానవ జాతికే శుభకరం.. రెండు హృదయాల తీపి కలయిక ప్రేమ..స్వచ్ఛతకు సంకేతం

ప్రేమ..యువతకు అసలైన పండుగ ప్రేమికుల దినోత్సవం..ఒక్క మాటలో చెప్పాలంటే "పచ్చికపై మంచు బిందువులా ప్రేమ పదం చిన్నదిలా, భావం పెద్దదిలా, అనుభూతి చెందిన వారికి తరతరాలకు తరగని తీయని ప్రేమ, అజరామం..అపురూపం..

## వారికి న్యాయమే.. గెలిచింది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విజయలక్ష్మి స్కూల్ టీచర్ కాగా, తండ్రి శ్రీకాంత్ పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ తమకు ఉన ్న ఇద్దరు ఆడపిల్లలను చదివిస్తునా ్నరు. అయితే ఉన్నతంగా తన పిల్లలు చదవాలని ఇద్దరు దంపతులు ఆదోనికి తమ మకాం మార్చారు..ఆదోనిలో తిరుమల నగర్‌లో నివాసం ఉంటున్న వారు తన పెద్ద కుమార్తె జాహ్నవిని ఉన్నత చదువులు కోసం 2021లో అమెరికాకి పంపారు..

ఉన్నత చదువుల కోసం వెళ్ ్లన తన కుమార్తె రెండేళ్లకే మృతి చెందిన సంఘటనను తండ్రీ జీర్ణించుకోలేక పోయాడు..ఈ విషయంలో సియాటెల్ సిటీ అధికారులే తన కుమార్తె మరణానికి కారణమని 110 మిలియను ్ల డాలర్లు పరిహారంగా చెల్లించాలని జాహ్నవికుటుంబం 2024 సెప్టెంబరులో కోర్టులో దావా వేసింది..

**జాహ్నవి మరణాన్ని జీర్ణించుకోలేక తండ్రి మృతి:-**

కోర్టులో వేసిన దావా ఎన్నాళకు తీర్పు వస్తుందోనని కుమిలి, కుమిలి జాహ్నవి తండ్రి ఈ నెల 11వ తేదిన ఆదోనిలోని తిరుమలనగర్‌లో మృతి చెందాడు.. తీవ్ర విషాదంలో ఉన్న ఈ కుటుంబంలో తల్లి విజయలక్ష్మితో పాటు చెల్లెలు మాత్రం ఇంట్లో ఉనా ్నరు..గురువారం తండ్రి మూడో రోజు కర్మకాండ చేస్తుండగానే వీరి కుటుంబానికి రూ.262 కోట్లు పరిహారం వచ్చినట్లు సమాచారంరావడం విశేషం..అయితే ఈ విషయం ఇంకా ఈ కుటుంబానికి తెలియలేదు..త్వరలోనే బాధిత కుటుంబానికి భారత ఎంబసీ ద్వారా ఈ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది..

## భోజనంలో నాణ్యత పాటించక పోతే చర్యలు

**- పాఠశాలలో ఫిర్యాదులు బాక్స్ ఏర్పాటు**



**గోనెగండ్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మధ్యాహ్నభోజనం వంట ఏజెన్సీవారు నాణ్యత పాటించక పోతే చర్యలు తీసుకుంటామని ఎంఈవోలు రామాంజినేయులు,నీలకఠ అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మోడల్ స్కూల్ లో భోజనంను పరిశీలించారు. కోడిగుడ్లను, సాంబర్ ను పరిశీలించారు.పిల్లలను భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అయితే భోజనం ఫిర్యాదు కోసం పాఠశాలలో ప్రత్యేకంగా ఫిర్యాదులు బాక్స్‌ను ఏర్పాటు చేశామని అందుకు గాను విద్యార్థులు భోజనం సక్రమంగ లేక పోతే బహిరంగంగా చెప్పేందుకు ఇష్టం లేక పోతే ఫిర్యాదుల బాక్స్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షహానాపర్విన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాబైన పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం



**డోన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మహాశివరాత్రి నీ పురస్కరించుకొని డోన్ పట్టణ మండలాల్లో అన్ని గ్రామాలలో ఈశ్వరుని దేవాలయాలు ముస్తాబై నాయి ఈ నెల 15వ తేదీన జాగరణ జరుగుతుంది అందులో భాగంగా ప్రతి దేవాలయంలో దీపాలతో అలంకరిం చారు పట్టణ సమీపంలో ఉన్న పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం చరిత్ర గలిగిన దేవాలయం ప్రతి సంవత్సరం మహాశివరాత్రిని పురస్క రించుకొని అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకుని వెళ్తారు మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో వివిధ రూపాలలో దేవునికి పూజ పురస్కారాలు చేస్తారు అదేవిధంగా దేవాలయం సమీపంలో గోశాలను ఏర్పాటు చేశారు వచ్చిన భక్తులు గోశాలలో కూడా వెళ్లి గోమాతను పూజించుకొని వెళ్తుంటారు దేవాలయ ధర్మకర్తలు బైసాని కుటుంబం ప్రతి సంవత్సరం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు బైసాని రాజు తెలిపారు.

## 18న వైయస్ షర్మిల జిల్లా పర్యటన



**కోవెలకుంట్ల ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 18న నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె ఇంచార్జీ బాలు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కోవెలకుంట్లలో మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన నేపథ్యంలో దీనికి నిరసనగా నంద్యాల జిలా ్ల గోస్పాడు నుంచి కానాలపల్లె, సిరివెళ్ల వరకు బస్సుయాత్ర చేపడతారని తెలిపారు. వైయస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మంత్రి నారాలోకేష్‌కు పాలాభిషేకం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** గత రెండు సంవత ్సరాలుగా పెండింగ్‌లో వున్న ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను విడుదల చేయించిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి కెవి సుబ్బారెడ్డి, కార్పొరేటర్ కె పద్మలతలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వందలాది మంది కెవి సుబ్బారెడ్డి కళాశాల ఇంజనీరింగ విద్యార్థులు పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.



# ఇంటిపన్ను వసూళ్లుకాక అధికారులు పడరాని పాట్లు



**పగిడ్యాల, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** ఏకీకృత కుటుంబసర్వే, ఇంటి పన్ను వసూలు కాకపోవడంతో అధికారులు పడరానిపాట్లు పడుతున్నారు. ఈనెల 15వతేదీలోపు వందశాతం పూర్తికావాలనీ రా ష్ట్ర కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. పగిడ్యాల మండలం చాలా సర్వేతోపాటు ఇంటిపన్నువసూలుచేయడంలో చాలా వెనకబడివుందనీ సకాలంలో పూర్తిచేయాలనీ జిల్లాస్థాయి అధికారులు చెప్పడంతో మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, మన్సూర్ భాష సతమతమైపోతున్నారు. పగిడ్యాల మండలంలోని ప్రజలు రైతులు పోలాలకు వెళ్లిపోవడంతోపాటు ఇతర పనుల నిమిత్తం స్థానికంగా లేకపోవడంతో ఉదయం ఇంటింటికి వెళ్లినప్పుడు ఇంటికి తాళాలువేయడంతో సాయంత్రంవేళ వెళ్లి ఇంటిపన్ను వసూల్లు చేస్తున్నారు. డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం ఇంటికి వెళ్లకుండా సాయంత్రం ఇంటింకి తిరుగుతూ పన్నువసూలు చేయడం రాత్రి వేళ స్థానిక సచివాలయంలో నిద్రపోతున్నారు. సాయంత్రం ఇంటికి వెళ్లి ఉదయం రావడం ఎందుకనీ స్థానిక సచివాలయం లో ఉంటూ విదులు నిర్వహించడంపట్ల పలువురు ఆశ్చరం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండులో రాత్రివేళ ఇంటిపన్ను వసూలుకు వెళ్లిన డిప్యూటి ఎంపిడిఓను చూసి పలువురు ఏమిటి సార్ పదవీవిరమణ త్వరలో కాబోతున్న మీరు రాత్రివేల ఇలా వచ్చారనీ ప్రశ్నించడంతోతప్పదు ప్రతినెల సక్రమంగా జీతం తీసుకుంటున్నాము కావున భాద్యతలు నిర్వహించక తప్పదు. పైఅధికారుల ఆదేశాలమేరకు తూచా తప్పకుండా పనిచేయవలసిందే అనీ సమాధానం ఇస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు వారు సక్రమంగా పనులు చేయనందున తాము చేయవలసిన పనులు తాము చేయవలసిన పరిస్థితి నెలకొందనీ, పంచాయతీ కార్యదర్శులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించిన కారణంగా వారు సక్రమంగా పనిచేయడంలేదనీ, తమకు మాత్రం తప్పదనీ జిల్లా అధికారులకు సమాధానం చెప్పవలసిన బాధ్యత తమపై ఎంతైనావుందనీ కావున పనిచేయకతప్పదనీ డిప్యూటి ఎంపిడిఓ అబ్బుర్ రహీం తెలిపారు.



# ఫార్మర్ రిజిష్టర్‌తోనే రైతులకు ప్రభుత్వ పథకాలు



**గోనెగండ్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఫార్మర్ రిజిష్టర్‌తోనే రైతులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ అన్నారు. శు క్రవారం ఆయన గోనెగండ్లలో మాట్లాడుతూ ప్రభుత్వ కొత్త నిబంధనల ప్రకారం ప్రతి రైతు 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందాలని కోరారు. ఫార్మర్ రిజిష్టర్‌లో నమోదు చేసుకున్న ప్రతిరైతుకు 11అంకెల విశిష్ట సంఖ్య వస్తుందన్నారు. ఈ విశిష్ట సంఖ్య పొందిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ పథకం,మరియూ ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్థాయని దీని కోసం రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రందిచాలని కోరారు. దీని కోసం రైతులు తమ పంట పట్టాదారు పాసుపుస్తకంను, ఆధార్‌కార్డు లింక్ అయిన ఫోన్ నెంబరును తీసుకొని రైతు సేవా కేంద్రంకు వెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు డివిజన్‌లో 16585 మంది రైతులకు గాను 12780 మంది రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించుకున్నారన్నారు. అలాగే గోనెగండ్లలో 15119 మంది కి గాను 12596 మంది, నందవరంలో 16059 మంది రైతులకు గాను 13021 మంది, మం త్రాలయం మండలంలో 10420 మంది రైతులకు గాను 8842 మంది రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించుకున్నారన్నారు. మిగత రైతులు త్వరలోనే రిజిష్టర్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా లెక్కల సేకరణ సమగ్ర కులగణన జరపాలి



**కర్నూలు సీటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రి డా" వీరేంద్ర కుమార్ ను కలిసిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శుక్రవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జనాభా లెక్కల సేకరణ ఫార్మేట్‌లో పొందుపరిచిన 33 ప్రశ్నావళిలోని 12వ ప్రశ్నను పరిశీలిస్తే,కుటుంబ పెద్ద ఎస్సీ/ఎస్టీ/ ఇతర వర్గం/ అని మాత్రమే ఇచ్చారని,వాటితో పాటు ఓబీసీ కాలమ్ కూడా జేర్చి సమగ్ర కులగణన చేపట్టాలి. న్యూఢిల్లీ లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంక్రరావు మీడియా సమావేశం తో మాట్లాడుతూదేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీల జనాభా కచ్చితంగా తేల్చేందుకు ఈసారి కేంద్రం చేపడుతున్న జనగణన ఫార్మేట్లో ప్రతి వ్యక్తి కులంతో పాటు ఓబీసీ కాలమ్ కూడా చేర్చాలన్నారు. ఇంకా వారు1931 వరకు బ్రిటిష్ ఇండియాలో మాత్రమే జనగణనతో పాటు కులగణన సమగ్రంగా జరిగింది తప్ప,మళ్ళీ స్వతంత్ర భారతంలో ఇంతవరకు జరగలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్1 నుండి జరిపే జనగణనతో పాటు సమగ్రంగా కులగణన నిర్వహిస్తామనడం ద్వారా ఓబీసీ సంఘాల చిరకాల వాంఛ నెరవేర్చినట్లయిందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని యావత్ భారత ఓబీసీ సమాజం హర్షిస్తూ,కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వానికి ముఖ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి దేశ ప్రధాని కావడం వల్లే ఇది సాధ్యమైందని భావిస్తూ నరేంద్ర మోడీకి అన్ని ఓబీసీ సంఘాల తరఫున కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. భారత్ ను విశ్వ గురువుగాప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ,దేశంలోని ఓబీసీల సమగ్రాభివృద్ధి సాధికారితలతోనే ఆది సాధ్యమని భావించడం సంతోషదాయకమన్నారు. కానీ జనగణన ఫార్మేట్‌లో పొందుపరిచిన 33 ప్రశ్నావళిలోని 12వ ప్రశ్న లో కుటుంబ పెద్ద ఎస్సీ/ఎస్టీ/ఇతర వర్గం అన్నారే గాని,ఆ కాలమ్ లో ఓబీసీ కాలమ్ చేర్చలేదన్నారు. అలా చేర్చక పోవడాన్ని దేశవ్యాప్త ఓబీసీ సంఘాల తో పాటు మొత్తం బీసీ సమాజం తీవ్ర ఆవేదన చెందుతుందన్నారు. ప్రతి ఒక్క ఓబీసీ వ్యక్తి యొక్క కులం తో పాటుఓ బి సి కాలమ్ లేకపోవుట వలన దేశంలోని 3,796 ఓ బి సి కులాల వారి విడివిడి జనాభా లెక్కలు గాని, ఓబిసి కులాల మొత్తం జనాభా వివరాలు ప్రభుత్వాలు తెలుసుకోలేవన్నారు. అందువలన ఓబీసీల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వాలు వివిధ పథకాలు రూపొందించి, ఆయా బీసీ కులాల వారికి వారి వారి జనాభా దామాషాల మేరకు అమలు జరపడం సాధ్యం కాదన్నారు. అందుకే అన్ని ఓబీసీ సంఘాలు ప్రశ్నావళి లోని 12వ అంశంలో ఎస్సీ/ఎస్టీ/ఓబిసి/మైనారిటీ/ఓసీ అంటూ ఐదు సామాజిక వర్గాల జనాభా వివరాలు సమగ్రంగా సేకరించాలన్నారు. ఎందుకంటే భారతీయ కుల సమాజంలో ప్రతి ఒక్క భారతీయుడు పై ఏదో ఒక సామాజిక వర్గానికే చెంది ఉంటారన్నారు. కావున కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచించి,సెన్సెస్ ఫార్మేట్ లో ఓబీసీ కాలం పెట్టి సమగ్ర కుల గణన జరపాలని యావత్ భారతీయ ఓబిసి సమాజం కోరుకుంటుందని నాయకులందరూ ఏకగ్రీవంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# షూటింగ్ పోటీలకు కస్తూరిబా బాలికలు ఎంపిక..



**కోసిగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి సూటింగ్ బాల్ పోటీలకు కోసిగి కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల బాలికలు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ షబానా అజ్మీన్ తెలిపారు.. గత నెలలో కర్నూలులో జరిగిన సూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు.. దీంతో ఈ నెల 14, 15 తేదీలలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు కోసిగి కస్తూరిబా బాలికలు వైష్ణవి, అమృత, మునేశ్వరీ, భూమి, లూసమ్మ అనే ఈ విద్యార్థినీలు పాల్గొంటారని ఆమె తెలిపారు.. ఇందుకు సహకరిస్తున్న పీఈటి సుమంగళిని ఆమె అభినందించారు.

# ఆడుతూ పాడుతూ చదవాలి...



**గడివేముల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త;** గడివేములలోని ఎంఈఓ కార్యాలయంలో జాదూ ఈ పిఠారా పంపిణీ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ మాధవీలత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జాదూ ఈ పిఠారా అనే మ్యాజిక్ బాక్స్ లో వస్తువుల ద్వారా ఆడుతూ పాడుతూ చదువును కొనసాగించవచ్చని, ఇందులో ఉన్న మెటీరియల్ వల్ల పిల్లలు ఆసక్తితో చదువు నేర్చుకుంటారని తెలిపారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మ్యాజిక్ బాక్స్ వల్ల పుస్తకాల భారం లేకుండా బొమ్మలు, కథలు, ఆటల ద్వారా పిల్లలకు అక్షరాలు, అంకెలు నేర్పించడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యాలయ సిబ్బంది, సీఆర్‌ఎంటీలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వరంగా ఫీజు రీయింబర్స్‌మెంట్



**ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు వరంగా ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ అని దాదాపు 1200 కోట్లు విడుదల చేయడం హర్షించితగ్గ విషయమని విద్యార్థిని, విద్యార్థులు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా కూటమి ప్రవృత నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువమల్లయ్య , పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, మండల కన్వీనర్ కేటీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని కర్ని ఫంక్షన్ హాల్ నుండి మాచాని సోమప్ప సర్కిల్ వరకు విద్యార్థులతో భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కుర్ని కళ్యాణమండపంలో కూటమి ప్రభుత్వ నాయకులతో ముఖ్యంగా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ఆయన చిత్రపటానికి విద్యార్థులు, నాయకులుపూలమాల వేసి పాలాభిషేకం చేశారు. పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరటి తోటకు నిప్పు :ఐదు లక్షలు ఆస్తి నష్టం



**డోన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో అరటి తోటకు నిప్పు అంటుకొని దాదాపు 500000 ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైతు సందు రమణ తెలిపారు అరటి తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారా లేక ప్రమాదవశాత్తు జరిగి ఉంటుందా అనే అనుమానాలు రేపుతున్నాయని బాధితుడు వాపోయారు అగ్ని ప్రమాదానికి గురవుతున్న అరటి తోటను అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పినారు రైతు రూరల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు భద్రత పై అవగాహన



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం పాఠశాలలో ట్రాఫిక్ నియమాలు పై అవగాహన కార్యక్రమాని శుక్రవారం నిర్వహిచారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై జెడ్ ఈ ఓ మాచని కవిత ఆదేశాలతో ప్రిన్సిపాల్ బుట్టా నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన సర్కిల్ నందు సమస్యలును ఎలా మనము పాటిచాలి సిగ్నల్ ఉంటే ఎలా చూసుకోవాలి సోమప్ప సర్కిల్లో ట్రాఫిక్ అవగాహనపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలో భాగంగా కారు లో ముఖ్యముగా సీట్ బెల్టు పెట్టుకొని అలాగే జీబ్రా క్రాసింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలైన విషయాలను గురించి తెలియజేశారు. పిల్లలు బైకులు నడపరాదని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని అలాగే హెలిమెంట్ తప్పకుండా ఉండాలినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

# నిధులున్నా.. అభివృద్ధికి నోచుకోని నగర పంచాయతీ

**గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీకి నిధులున్నా అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీంతో నగర పంచాయతీలో పరిధిలోని ఆయా కాలనీలల్లో సి.సి రోడ్లు,మురికి కాల్వల నిర్మాణాలు,పలు కాలనీలల్లో తాగు నీటి ఇబ్బందులతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. గత 15వ ఆర్థిక నిధుల కింద గూడూరు నగర పంచాయతీకి 8 కోట్ల రూపాయలు విడుదల కాగా వీటిలో 4 కోట్ల 50 లక్షల రూపాయలకు టెండర్లు వేసి టెక్నికల్‌గా పనులు చేసేందుకు అనుమతి వచ్చిందని సమాచారం. మిగతా నిధులకు కూడా టెండర్లు పిలుస్తామని ఇక్కడి నగర పంచాయతీ అధికారులు తెలుపుతున్నా ఆ నిధులకు ఇంత వరకు టెండర్ పిల్చిన దాఖలాలు కనిపించడం లేదనే చెప్పాలి. ఈ విషయంపై పలు మార్లు స్థానిక నగర పంచాయతీ పాలక మండలి సభ్యులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఇదిగో అదిగో అంటూ కుంటి సాకులు చెబుతూన్నారు కానీ నిధులకు సంబంధించిన టెండర్లు పిలువడం లేదని సర్వత్రవ్యక్తం అవుతోంది. ఇది ఇలా ఉంటే ఇది వరకు నగర పంచాయతీ పరిధిలో చేసిన పనులకు ఇంత వరకు బిల్లులు రాలేదని, చేసిన పనులకు బిల్లులు మంజూరైతే తాము తిరిగి పనులు చేపడుతామని కాంట్రాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక నగర పంచాయతీ కమీషనర్ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా నగర పంచాయతీ పరిధిలో ఉన్న నిధులకు త్వరలో టెండర్లు పిలుస్తామని సమాధానం ఇవ్వడం కొసమెరుపు.

# సంక్షేమ పథకాల జీవనాడి - రైతన్న ఐడీ

**- ప్రతి రైతు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి - ఏఓ ఉషారాణి**



**దేవనకొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల జీవనాడి-రైతన్న ఐడీ (ఫార్మర్ ఐడీ) అని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానికవ్యవసాయ కార్యాలయం లో ఆమె రైతులతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందుటకు ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషనన చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న పీఎం కిసాన్, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలకు అర్హులైన రైతులకు పారదర్శకంగా మరియు నేరుగా అందించడమే లక్ష్యంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అమలులో ఉందన్నారు. ఆధార్ వివరాలు, భూమి రికార్డులు, పంట వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం నమోదు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువుల సరఫరా, పంటల బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా ఐడీ నంబర్ తప్పనిసరి తెలిపారు. సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి, ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్, భూమి పత్రాల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

# జాతీయ స్థాయి చిత్రకళ పోటీల్లో మెరిసిన కీర



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త;** జాతీయ స్థాయి చిత్రకళ పోటీల్లో ఆదోని ఆణిముత్యం క్రియేటివ్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 6, 7, 8వ తేదీల్లో హైదరాబాద్‌లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రకళా పోటీల ప్రదర్శనలో ఆదోనివాసి ప్రముఖ చిత్రకారుడు కీర మెరిశాడు. ప్రదర్శన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు జానపద కళా విలువలు అనే కాన్సెప్ట్‌తో చిత్రించిన పలువురి చిత్రకారుల చిత్రాలను ప్రదర్శించారు. అందులో ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీర వేసిన చిత్రం ఎన్నికై ప్రదర్శింపబడింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఫయాజుద్దీన్, ఉపాధ్యాయులు వి.రమేష్‌నాయుడు, సునీల్ రాజ్‌కుమార్, రాజ్, సతీష్ తదితరులు కీరను అభినందించారు.

# రంజాన్ నెలలో సహేరి సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఈనెల 18 వ తేదీ నుంచి ముస్లిం పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో పట్టణ ముస్లిం సోదరుల "సహేరి" (తెల్లవారుజామున తినే భోజనం) సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయం లో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ తరపున నిర్వహించే తెల్లవారుజామున (సహేరి) కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. షాబుద్దీన్ మాట్లాడుతూ ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వారు అల్లాహ్ సన్నిధిలో ఇప్పటికీ ఉచితంగా 9 సంవత్సరాలు సహేరి ఏర్పాటు చేశారని పదవ సంవత్సర సహేరి ఏర్పాటు కార్యక్రమానికి తను రావడం చాల ఆనందంగా ఉందని తెలిపారు. ఉపవాస దీక్షల వల్ల అల్లాహ్ సన్నిధిలో స్వర్గం పొందుతారని ప్రతిఒక్కరూ ఈ యొక్క నెలలో దానధర్మాలు చెయ్యాలని బీదవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ ఉపవాసం ఉండే వాళ్ళు తప్పకుండా తమ ఇంటి దగ్గరికి రావాలని అలాగే ఇంట్లో ఉండే వారి కోసం ఉచితంగా పార్సిల్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 8522022080 నెంబర్ కి సంప్రదించాలన్నారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి ఆసిఫ్ బేగ్, ఖాజా హుస్సేన్, పాన్ మహమ్మద్, నాయబ్. సయ్యద్ అసదుల్లా, ఖాదర్ వలి పాల్గొన్నారు

# నందవరం గ్రామంలో అగ్ని ప్రమాదం



**బనగానపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండలం లోని నందవరం గ్రామంలో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త పెద్ద భాస్కరయ్య పెద్ద మహాదేవుడు పశువుల కొట్టం శుక్రవారం మధ్యాహ్నం సమయం లో ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదాం జరిగింది ఈ ప్రమాదంలో 5 పెద్ద పాడి పశువులు, 3 దూడలు సహా మొత్తం 8 పశువులు చర్మం కాలి ప్రాణాలతో కొట్టుమిట్టలాడు తున్నాయి. కొట్టం లో ఉన్న వ్యవసాయ పని ముట్లు (పైపులు,గుంటిక,గొర్రు,పల్లమాను,పట్టే,ఇతరత్రా వస్తువులు) మంటల్లో కాలి పనికి రాకుండా పోయాయి. 4లక్షల రూపాయలపైనే నష్టం వాటిల్లింది అని వ్యవసాయం బర్రెల మీద జీవనం సాగించే వాడినని ప్రభుత్వం ఆదుకోవాలి అని రైతు భాస్కరయ్యగారి మహాదేవుడు కన్నీరు మున్నీరు అయ్యారు.

# చట్టాలపై ప్రతిపౌరుడు అవగాహన కలిగి ఉండాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** చట్టాలపై ప్రతిపౌరుడు అవగాహన కలిగి ఉండా లని సరళమైన బాషలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా పుస్తకాన్ని రచించడం జరిగిందని వక్ఫ్‌లాస్ రచయిత ఎఎండి. ఇంతియాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025లో చేసిన సవరణలు, కోర్టు తీర్పులు సైతం తెలియజేస్తు పుస్తకంలో పలు అంశాలను క్లుప్తంగా విరించినట్లు ప్రతివ్యక్తి ఈ పుస్తకాన్ని చదివి విజ్ఞానాన్ని పొందాల న్నారు. తాను ప్రభుత్వంలో మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీగా పనిచేస్తున్నప్పుడు చాల కోర్టు కేసులు పరిస్కరించాల్సి వచ్చేదని ఆవిధంగా చట్టాలను చదివి వక్ఫ్ చట్టాలపై పుస్తకాలు రాయాలని అనిపించి ఎంతో బాధ్యతతో ఈపుస్తకం రచించినట్లు తెలిపారు. వెంకటరామిరెడ్డి (లోకాయుక్త కర్నూలు) జనాబ్ జావిద్ రషీద్ సాబ్ (అబ్దుల్ హాక్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్) జనాబ్ జంషిద్ అలిఖాన్, మెట్రో (ఇండస్ట్రీయలిస్టు) రాజశేఖర్ మాంటిస్సోరి ఎడ్యుకేషనల్,జనాబ్ డా మన్సూర్ రెహమాన్ సాబ్ కర్నూలు (డిస్ట్రిక్ట్ ఇంటెలెక్టువల్ ఫోరం)ప్రొఫెసర్ సమి ఉద్దీన్ సాబ్ ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



**కొత్తపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలం దుద్యాల గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో మేరి శుక్రవారం తనిఖీచేశారు. ముందుగా ఈ తనిఖీల్లో రిజిష్టర్‌లు పౌష్టికాహార నిల్వను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిచిన్నారికి నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలని, అంగన్‌వాడీ సిబ్బంది సమయపాలన పాటించా లన్నారు. క్రమం తప్పకుండా వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. చిన్నారులపట్ల జాగ్రత్తగా వ్యవహారించాలని మెరుగైన విద్యను అందించాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే 2029 ఎన్నికల్లో ఆలూరు గడ్డపై టీడీపీ పార్టీ జెండా ఎగురవేయడం... తథ్యం

**- ఆలూరు ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల్లోనే రూ.250 కోట్ల అభివృద్ధి పనులు**
**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్**





**హొళగుంద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త;** రాబోయే 2029 ఎన్నికల్లో ఆలూరు గడ్డపై టీడీపీ పార్టీ జెండా ఎగురవేయడం తథ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్‌లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎల్ఎల్‌సీ అతిథి గృహంలో టీడీపీ పార్టీ మండల కన్వీనర్ డా.తిప్పయ్య అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వైకుంఠం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి మండలంలోని టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఆలూరు నియోజకవర్గ గడ్డపై టీడీపీ పార్టీ జెండా ఎగరలేదన్నారు. అయినా నాటి నుంచి నేటి వరకు టీడీపీ పార్టీ కేడర్‌లో ఎలాంటి జోష్ తగ్గలేదన్నారు. హొళగుంద-ధణాపురం ప్రధాన రహదారి నిర్మాణం పనుల కోసం రూ.11 కోట్లు మంజూరయ్యాయని, వారంలో పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే హొళగుందలోని వాల్మీకి సర్కిల్ నుంచి సినిమా రోడ్డు వరకు దాదాపు 2 కి.మీ. సీసీ రోడ్డు వేశామన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, డైరెక్టర్ దుర్గప్ప, జాకీర్, పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, ఆర్గనైజేషన్ సెక్రటరీ నెరణికి మల్లికార్జున, ఎల్లార్తి మల్లికార్జున, యువ నాయకులు మిక్కిలి రాజేంద్రగౌడ్, ఈరన్నగౌడ్, మైనార్టీ నాయకులు మోహిన్, తోక వెంకటేష్, ల్యాబ్ గిరి, బకాడి వీరేష్, వీరేంద్ర, ఖాదర్‌బాషా, హనుమంతు, నాగేంద్ర, పెద్దహ్యాట వీరేష్, మల్లికార్జున, రాము, చిన్నహ్యాట తాయప్ప, ఎండీహళ్లి సుధాకర్, హెబ్బటం మల్లికార్జున పాల్గొన్నారు.

# వైభవంగా సీతారామస్వామి ఆలయ వార్షికోత్సవం

**కొత్తపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రం కొత్తపల్లె గ్రామంలో శుక్రవారం శ్రీసీతారామస్వామి ఆలయ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సీతారాముల వారి పంచలోహ ఉత్సవ విగ్రహాలకు చర ప్రతిష్ట మహోత్సవం, గణపతిపూజ, నవగ్రహారాధన, ఆలయ నిర్వాహకులచే పంచసూక్తములు, నారాయణ ఉపనిశత్ పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన, అగ్నిప్రతిష్ఠాపనం, సుదర్శనహోమం, శ్రీసీతారామ పరిహార దేవతాహోమములు, పూర్ణహుతి, సా ర్వార్థపూర్ణ వైకానసగము ప్రకారంగా దేవతా ఉత్సవ మూర్తులకు పురోహితులు నిర్వహిచారు. భక్తులు కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# ఇరుముడితో శివస్వాముల శ్రీశైల పాదయాత్ర



**కొత్తపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రం కొత్తపల్లెలో శివస్వాముల భక్తబృందం శుక్రవారం తెల్లవారుజామున శ్రీపార్వతీదేవి సమేత సోమేశ్వరస్వామి దేవస్థానంలో శివస్వాములు స్వామివారికి పాలాభిషేక పూజలు కుంకుమార్చన, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ పురోహితుడు యాదవేణి లక్ష్మీనరసయ్య శర్మ శివస్వాములకు ఇరుముడి కట్టి కాయకర్పూరాలు సమరి ్పంచారు. అనంతరం 60 మంది శివస్వాములు మంగళవాయిద్యాల నడుమ గ్రామ నలుమూలల శ్రీపార్వతీసమేత సోమేశ్వరసా ్వమి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం తాండవ మల్లేశ్వరస్వామి ఆలయం శివస్వాములందరు తిరగి కాయకర్పూరాలు సమర్పించి శివనామస ్మరణతో గ్రామ నలుమూలలు తిరిగి గ్రామశివారు నుంచి శ్రీశైలానికి పాదయాత్రగా కాలినడకన బయలుదేరారు.

# నంద్యాలకు తరలివెళ్లిన ఎస్టీయు నాయకులు



**చాగలమర్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు చాగలమర్రి మండలం నుండి ఎస్టీయు నాయకులు రెండవదశ పోరాటంలో భాగంగా శుక్రవారం నంద్యాలకు తరలివెళారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చాగలమర్రి మండల ఎస్టీయు కార్యాలయం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్, రాష్ట్ర కౌన్సిలర్ సురేషప్ప, జిల్లా అదనపు కార్యదర్శి ఉస్మాన్‌తో పాటు పలువురు నాయకులు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ర్యాలీకి తరలివెళ్లారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాడతామని వారు తెలిపారు. తరలివెళ్లిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గురుచంద్రుడు, సీనియర్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, సుబా ్బరావు, ఏవి రమేష్‌బాబు, స్వామిరెడ్డి, జనార్థన్ వర్మ పాల్గొన్నారు.

# 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఈనెల 17వ తేది జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వారికి అల్‌బెండోజోల్ 400 మి.లి.మాత్రలు మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తరువాత మింగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అహోబిల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు డా.లిఖీత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి ఆరోగ్యసిబ్బందికి ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా డాక్టర్ లిఖీత్‌రెడ్డి మాట్లాడుతూ అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుండి 5 సంవత ్సరాల చిన్నారులకు అల్‌బెండోజోల్ 400 గ్రాముల మాత్రలు వేయాలన్నారు. అలాగే పిల్లలకు మాత్రలు వేసే జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖ, ఆరోగ్యశాఖ, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ, ఆరోగ్యసిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రక్తహీనత నివారణ దినోత్సవం



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త;** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ సంయుక్తంగా ప్రపంచ రక్తహీనత నివారణ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక అక్షరశ్రీ పాఠశాలలో రక్తహీనతపై విద్యార్థినీ, విద్యారు కుఉ వ్యాసరచన, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించి, పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఐఎంఏ సెంట్రల్ వర్కింగ్ మెంబర్ డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడారు. రక్తహీనత ముఖ్యంగా ఆహార లోపం వల్ల చిన్నారులకు, యుక్త వయస్సులో ఉన్న పిల్లలకు, స్త్రీలకు, గర్భిణీలకు ఎక్కువగా ఉంటుందన్నారు. విటమిన్ లోపం వల్ల రక్తహీనత వస్తుందని, పేగులో నులి పురుగులు ఉండడం వల్ల జన్మత: వచ్చే కొన్ని రకాల వ్యాధులతో రక్తస్రావం జరగడం వల్ల రక్తహీనత వస్తుందని తెలిపారు. మనం తినే ఆహారంలో విటమిన్‌లు ఐరన్ తగినంతగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. సంవత్సరానికి రెండుసార్లు నులి పురుగులకు మందులు వేసుకోవాలన్నారు. దాదాపు 8 పాంతాలల్లో 20 మంది వైద్యులు ఈ రక్తహీనత గురించి అవగాహన సదస్సులు నిర్వహించారు. వైద్యులు మనీషా, హరీష్, అనూష, రఘునాథ్, మాధవి, వినయ్, సైఫుల్లా, మధుసూదన్, ఆదిత్య, ప్రణీత, స్రవంతి, గంగాధర్‌రావు, సందీప్, ఉజ్జినయ్య, సూరదాస్ పాల్గొన్నారు.

# సంచార రైతు బజార్ ద్వారా.. కాలనీలకు టమాటాల సరఫరా



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని రైతు బజార్‌కు ఇటీవల భారీగా టమాటాల దిగుబడి రావడంతో, అధికారుల ఆదేశాల మేరకు దూర ప్రాంత కాలనీలకు ప్రత్యేకంగా సరఫరా చేపట్టారు. సోమిశెట్టి నగర్, గణేష్ నగర్ తదితర కాలనీలకు సంచార రైతు బజార్ ద్వారా ఆటోలో టమాటాలను తరలించి విక్రయించారు. పై అధికారుల ఆదేశాల మేరకే ఆటోలో టమాటాలు పంపడం జరుగుతుందని రైతు బజార్ స్టేట్ అధికారి కళ్యాణ్ తెలిపారు. హార్టికల్చర్ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. రైతు బజార్‌కు రాకపోకలు సౌకర్యంగా లేని కాలనీల ప్రజలకు నేరుగా అందుబాటులో తక్కువ ధరకే టమాటాలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సంచార రైతు బజార్ కార్యక్రమానికి కాలనీల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రైతులకు సరైన ధర లభించడంతో పాటు వినియోగదారులకు కూడా తాజా కూరగాయలు అందుబాటులోకి రావడంతో ఇరువర్గాలకూ లాభదాయకంగా మారింది.



# శ్రీశైలం పాదయాత్రకు ఎంపీ డా.బైరెడ్డి శబరి సిద్ధం

**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధిః** మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల సందర్భంగా నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి 42 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర ద్వారా శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి వారిని దర్శించుకోనున్నారు. శనివారం ఉదయం 4 గంటలకు కర్నూలు నుండి బయలుదేరి 6 గంటలకు ఆత ్మకూరు మండలం వెంకటాపురం శ్రీమల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు 6.30 గోశాల కట్ట ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు అనంతరం నాగలూటి చెంచుగూడెం ముర్తుజావలి దర్గాలో ప్రార్ధన. 7.30 నుండి 8.30 వరకు నల్లమల ఆరణ్యంలో నాగలూటి



వీరభద్రాలయం రస్తాలోని అటవీశాఖ బేస్ క్యాంపు అల్పాహార విరామం. 30 ఏళ్లుగా శ్రీశైలపాదయాత్రికులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులతో మాట్లాడి తాపలు (మెట్లమార్గం) ద్వారా నల్లమల ఆరణ్యంలో పెద్ద చెరువు చెంచు గూడెంలో మధ్యాహ్నం 1 గంటలకు చేరుకొని భోజన విరామం. అనంతరం పాదయాత్ర 4 గంటలకు మొదలై భీమునికోటకు చేరుకున్న తరువాత ఒక గంట విశ్రాంతి. అనంతరం భీముని కొలను నుంచి శ్రీశైలం చేరుకున్న తరువాత నేరుగా దర్శనానికి బయలుదేరుతారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఈవో

**: మాజీ ఎమ్మెల్యే కాటసానికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ అధికారులు**



**బనగానపల్లె ఫిబ్రవరి 13 ప్రభాత వార్త :** ఈనెల 14నుంచి 18వ తేదీ వరకు శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి వారి మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి వార్ల కళ్యాణ,రథ, వసంతోత్సవ,తెప్పోత్సవములకు విచ్చేయాలని శుక్రవారం ఆహ్వాన పత్రికను ఆలయ కార్యనిర్వాహనాధికారి డి పాండురంగా రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ ఆలయ సిబ్బంది ప్రసాద్ లు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి వారు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.

## స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ



**మహానంది, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల సందర్భంగా శ్రీకామేశ్వరిదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు పట్టువస్త్రాలు అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన వారణాసి రాంమోహన్‌రావు, విజయలక్ష్మీ దంపతులు పట్టువస్త్రాలను ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ప్రతిసంవత్సరం స్వామి అమ్మవార్లకు కళ్యాణానికి అనవాయితీగా పట్టువస్త్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈసందర్బంగా వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మలు దాతలను వేదమంత్రోచ్చరణ మధ్య ఆశీర్వచనం చేసి స్వామివారి మెమోంటోతో పాటు ప్రసాదాలను అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయినిపేట జంక్షన్ నుండి వేర్‌హౌస్ గోడౌన్ దాటిన తరువాత జమ్ములమడుగువైపు నుండి అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బండ నాగాంజనేయులు (29) జమ్ములమడుగువైపు నుండి వస్తుండగా తన స్నేహితుని కోసం బండ నాగాంజనేయులు మోటార్ సైకిల్‌ను వెనక్కుతిప్పుచుండగా అదేసమయంలో జమ్ములమడుగువైపు నుండి ఏపీ 39యుజి 3702 నంబరు గల కారు డ్రైవర్ కుళాయి అనే వ్యక్తి అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి మోటార్ సైకిల్‌ను ఢీకొనగా బండా నాగాంజనేయులు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు ఘటనస్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించి కేసు నమోదుచేసినట్లు ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసులు తెలిపారు.

## రైతులకు యూనిక్ ఐడి తప్పనిసరి



**వెల్దుర్తి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** రైతులకు యూనిక్ ఐడి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,వెల్దుర్తి మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం వెల్దుర్తి రైతుసేవాకేంద్రం-1ని ఏడిఏ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఏఓ అక్బర్‌బాషతో కలిసి రైతులతో సమావేశం నిర్వహించారు.రైతుసేవాకేంద్రం సిబ్బంది రైతులకు నమోదు చేస్తున్న యూనిక్‌ఐడిని పరిశీలించారు.వారు మాట్లాడుతూ వ్యవసాయరాయితీ పథకాలైన పిఎం కిసాన్, అన్నదాతసుఖీభవ, పంటల భీమా,రాయితీపై విత్తఆనలు,పనియుట్లు,యూరియా,ఇతర ఎరువులు ,మద్దతు ధరపై పంటల దిగుబడుల అమ్మకం,సున్నావడ్డీ వంటి రాయితీ పథకాలకు రైతుల యూనిక్ ఐడి నెంబర్‌ను తప్పనిసరిగా చేయడం జరుగుతుందన్నారు.మండలంలోని రైతులు మీ గ్రామాల్లోని రైతుసేవాకేంద్రానికి వెళ్లి యునిక్‌ఐడినెంబర్‌ను చేయించుకోవాలన్నారు.వెల్దుర్తి మండలంలో పంటనమోదు కార్యక్రమం 80 శాతం పూర్తయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,వెల్దుర్తి మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష,ఏఇఓలు మాలినిదేవి,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే పారశాల.. ఆకస్మిక తనిఖీ

**- బిసి బాలికల వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్**

**వెల్దుర్తి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను శుక్రవారం ఎంజెపి స్కూల్స్ కన్వీనర్ శ్రీదేవి,జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ప్రసూనతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు. వంటగదిని,స్టోర్‌రూంను ,సరుకుల ఎక్స్‌పైరీ తేదిని పరిశీలించి ఫుడ్ కమిటీ మెంబర్లతో వారు సంభాషించి వివరాలు తెలుసుకున్నారు.ఆహారపదార్థాల నాణ్యత, శుభ్రత,రికార్డుల మెయింటెనింగ్‌ను ఇలాగే పాటించాలన్నారు.10వతరగతి విద్యార్థినీలతో వారు మాట్లాడుతూ పదోతరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.గత సంవత్సరం ఫలితాలను వారు ప్రిన్సిపాల్ షబానాబేగంను అడిగి తెలుసుకున్నారు.

**- బిసి బాలికల వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా బిసి వెల్ఫేర్‌ఆఫీసర్ కె.ప్రసూన..**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో శుక్రవారం బిసి బాలికల వసతిగృహాన్ని శుక్రవారం జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కె.ప్రసూన ఆకసి ్మక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.వంటగది,విశ్రాంతగదులు,స్టడీరూంలు, వాష్‌రూంలు పరిశీలించారు.పదోతరగతి విద్యార్థినీలతో ఆమె మాట్లాడారు.వందశాతం ఉతీ ్తర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని వసతిగృహ సంక్షేమ అధికారిణి గిరిజాదేవికి సూచించారు. వసతిగృహంలో మౌలికవసతుల కల్పనకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడి వాతావరణం,పచ్చదనం,పరిశుభ్రత,విద్యార్థుల క్రమశిక్షణపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

# శ్రీశైలం భక్తులకు.. నాణ్యమైన ఆహారం అందించాలి

**: కర్నూలు ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ రావు..**



**కర్నూలు సిటీ, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త :** శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం చేరుకున్న మల్లన్న స్వామి భక్తులకు నాణ్యమైన భోజనం తో పాటు,స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని కర్నూల్ ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ రావు తెలిపారు.శ్రీశైలం లోని అన్న దాన సత్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. శ్రీశైలం లోని అన్నదాన సత్రాలు తిరుగుతూ, సత్రాలు కు చెందిన కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఇందులో భాగంగా కురువ సంఘం నకు చెందిన సత్రం కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.ఆహారం విషయంలో నియమ నిబంధనలు పాటించా లని తాజా కూరగాయలు,నాణ్యమైన వంట సరుకులు వాడాలని తెలిపారు. వంట మనుషులతో పాటు,ఆహారం సరఫరా చేసే వారు కూడా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. కురువ వంశ నిత్యాన్నదాన సత్రం కమిటీ సభ్యులు గుడిసె శివన్న తో పాటు,కమిటీ అధ్యక్షులు రంగస్వామి, మాట్లాడుతూ, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదే విధం గా దేవస్థానం వారు అందించిన లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రం ద్వారా భక్తులకు ప్రసాదం కూడా విక్రయిస్తూ సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటుగా ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు,కోశాధికారి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మహేష్,ఉప కార్యదర్శి ప్రసాద్, సభ్యులు నాగన్న, నాగేషులు, శివ,బీరప్ప,తో పాటు, ఆఫీసు సిబ్బంది తిమ్మయ్య, సుబ్బయ్య,హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా..!

**: 200 మంది శివ స్వాములకు అల్పాహారం పంపిణీ చేసిన ముస్లిం సోదరుడు**
**: కుల మతాలు వద్దు కలిసిమెలిసి ఉందాం**
**: సమాజంలో అందరి దేవుళ్లను ప్రార్థిద్దాం మానవత్వం చాటుకున్న పఠాన్ వలి ఖాన్**

**ఆత్మకూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక గా నిలిచిందని మరోసారి ఆత్మకూరు పట్టణంలో నిరూపించుకున్నారు సమాజ సేవ కోసం పాటుపడుతూ ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకొని నిరుపేదలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ మానవత్వం ముందర కుల మతం పనిచేయదని స్నేహపూర్వకంగా ఉంటూ కలిసిమెలిసి ప్రశాంతమైన జీవితాలలో కుల మతాల గొడవలు లేకుండా ఐక్యంగా ఉంటూ అందరి దేవుళ్లను ప్రార్థించాలన్నదే తమ ఆశయం మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎంతోమంది శివ స్వాములు మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం మాలధారణ చేపట్టారు 200 మంది శివ స్వాములకు ఆత్మకూరు పట్టణానికి చెందిన 1వ వార్డు టిడిపి ఇన్చార్జి సీనియర్ పాత్రికేయుడు పటాన్ వలి ఖాన్ శివ స్వాములకు అల్పాహారం దగ్గరగా ఉండి పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పటాన్ వలి ఖాన్ మాట్లాడుతూ మానవత్వానికి మతం అడ్డు రాదని తెలిపారు రాజకీయాల కోసం మతాల పేరుతో రెచ్చగొట్టే విధంగా విధ్వంశాలు సృష్టించి అన్నదమ్ములల కలిసి మెలిసి ఉన్నచోట ఘర్షణ వాతావరణంలకు తావు లేకుండా శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని కొనియాడారు శివ స్వాములకు అల్పాహారం అందిస్తే ఆ పరమశివుడికే అల్పాహారం అందించినట్లు గా ఆ దేవుడు ఇచ్చిన వరంగా ఉందని కొనియాడారు కుల మతాలను వదిలేసి ఐక్యమత్యంతో



కలిసిమెలిసి జీవించే విధంగా ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని వివరించారు శివ స్వాములకు అల్పాహారం అందించినందుకు ప్రజల నుంచి పఠాన్ వలి ఖాన్ కు ప్రశంశాల జల్లు కురిపిస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ ఆత్మకూరు పట్టణంలో మరొక్కసారి హిందూ ముస్లింలందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉంటామని నిరూపించుకున్నారు

# ఇంటి పన్ను కట్టకపోతే.. మూతి పగులుతుంది..!

**: వ ృద్దురాలుపై పిఎస్ ఆగ్రహం**
**- ఎంపిడిఓకు ఫిర్యాదు**

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వాహణలో ప్రజలతో సమంజసమైన రీతిలో ప్రవర్ధించాలి. ప్రజల పట్ల అసభ్యంగా, అమర్యాద పూర్వకంగా వ్యవహరించ కూడదు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాకు చెందిన పంచాయితీ కార్యదర్శి ఫాతిమా ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. స్థానిక బైరెడ్డి కాలనీలో శుక్రవారం ఉదయం పంచాయితీ కార్యదర్శి ఫాతిమా ఇంటి పన్ను వసూళ్లకు వెళ్లింది. అదే కాలనీకి చెందిన అబ్బాస్ మియ్యా భార్య జిలేఖబి ఇంటికి వెళ్లిన పిఎస్ ఇంటిపన్ను చెల్లించలేదని అడగడంతో తన కుమారులు బయటికి వెళ్లారని, వారు వచ్చిన తరువాత పన్ను కడతామని చెప్పడంతో పిఎస్ జిలేఖాబి పై పరుష పదజాలంతో ధూషించిందని భాదితరాలు వాపోయింది. ఏమైన నీకు సిగ్గు ఉందా..ఇంటిపన్ను కట్టకపోతే.. మూతి పగలు గొడతానని హెచ్చరించిందన్నారు. నీ కొడుకు కాంట్రాక్టు పనులు చేస్తాడు కదా బిల్లులపై సంతకాలు చేయనని, ఎలా



పనులు చేస్తాడని తనను బెదిరింపులకు గురిచేసిందన్నారు. దీంతో మనస్థాపానికి గురైన వ ృద్దురాలు కొడుకులకు సమాచారం ఇవ్వడంతో వారు రూ. 700లు ఇంటి పన్ను పిఎస్ ఖాతకు ఫోన్ పే ద్వారా చెల్లించారు. అయితే పిఎస్ ఇంటి పన్ను రషీదు మాత్రం అదాన్సుగా ఫిబ్రవరి 15 వతేది వ్రాసి బిల్లు ఇవ్వడాన్ని చూసిన వారు అవాక్కైయారు. ఈ సంఘటనపై జలిలేఖా బి తన కుమారులతో కలిసి ఎంపిడిఓ గోపిక ృష్ణకు పంచాయితీ కార్యదర్శి ఫాతిమాపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ విలేకర్లతో మాట్లాడుతూ జరిగిన సంఘటనపై విచారించేందుకు డిప్యూటి ఎంపిడిఓను విచారణ అదికారిగా నియమించామని, విచారణ నివేధిక ఆధారంగా పిఎస్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఆళ్లగడ్డ కోర్టులో ప్రశాంతంగా న్యాయవాదుల సంఘం ఎన్నికలు

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ కోర్టులో రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి మాట్లాడుతూ 163 మంది న్యాయవాదు లుండగా 149 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నార్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఇదేవిధంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రాధాన్యత క్రమంలో 23 మందిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులను బ్యాలెట్ బాక్సులను డిటిడిసి కొరియర్ ద్వారా తరలించి వారం రోజుల అనంతరం కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించడం జరుగు



తుందన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాది బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మందికి పైగా న్యాయవాదులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగిందనా ్నరు. ఈసమావేశం లో ఎన్నికల పోలింగ్ అధికారి శివరామిరెడ్డి, షహినా బేగం, సుబ్బయ్య, బాలగురెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, గణేష్, బాబా ఫకృద్దీన్, సుదర్శన్‌రెడ్డి, జయ చంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల హర్షం



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన కాటసాని శివ నరసింహారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ మద్దూరు సుమంత్ రెడ్డి, కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి మరియు గగ్గుటూరు చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా తమను అభినందించడానికి వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన కాటసాని శివ నరసింహారెడ్డి

## మహిళా సాధికారతకు పోరాడిన సరోజినాయుడు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** స్వాతంత్ర ్య పోరాటంలో పాల్గొని మహిళలకు ఆర్థిక, రాజకీయ, విద్యపరంగా సమాన హక్కులు ఉండాలని వారికి ఓటు హక్కు కల్పించాలని బాల్య వివాహాలు రద్దుచేయాలని నొక్కిచెప్పిన స్త్రీజాతి ఆణిముత్యం సరోజి నాయుడని డా.బి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిల ్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలలో ఇంగ్లీషు డిపార్టుమెంటు మరియు మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా సరోజినాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత ్సవాన్ని జరిపి ఆమె చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా ఆంగ్ల శాఖ అధ్యక్షులు డా.వై రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్త్రీ అంటే అబల కాదని ఒక శక్తి అని నిరూపించిన వారిలో మొదటగా సరోజినాయుడును గుర్తుచేసుకోవచ్చున్నారు. భారతజాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలు, తొలి మహిళా గవర్నర్‌గా ఆమె మార్గదర్శిని నిలిచారన్నారు. గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తు ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ప్రధాన పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఈకార్య క్రమంలో డా.వై రాజశేఖర్, ఎస్జే రవిప్రకాష్, డా.యల్లా కృష్ణ, డా.దలవాయి శ్రీనివాస్, డా.వి.ఎం రాజశేఖర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## హొళగుంద పీహెచ్‌సీని




## ఆధునీకరించిన ఎస్‌బీఐకు కృతజ్ఞతలు

**హొళగుంద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ని అభివృద్ధి చేసినందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్‌కు ఆసుపత్రి వైద్య సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అవేర్ తో కలిసి మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలను హొళగుంద, గజ్జహళ్లి పీహెచ్‌సీలకు అందించేందుకు ముందు కొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ బీఎం మహేష్‌కుమార్ యాదవ్, పీహెచ్‌సీ డాక్టర్ బిందు మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల అవినీతి దందాపై రేపు సిపిఐధర్నా

**ఆదోని విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఏపీలోని ప్రైవేటు కార్పొరే టు ఆసుపత్రులు విచ్చలవిడిగా అక్రమంగా రోగుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి ప్రజలను పీడిస్తున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి టీ వీ రేష్ అన్నారు రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిరసనగా రేపు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు రోగులకు అనవసరంగా వైద్య పరీక్షలు నిర్వహించి వేలకు వేలు ఉన్నారని మెడికల్ మాఫియా తో చేతులు కలిపి అవసరం ఉన్న లేకున్నా అధిక ధరలకు మందులు రోగులకు అంటగట్టి పీడిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో ఆదోని 1 2 మండల కార్యదర్శి

